348)లలిత

ప|| అతని నడగవో చిత్రగుప్త నాయందలియోగాము లన్నియును |
అతడే మీ కుత్తరము చెప్పెడివి యన్నిటికిని మము దడవకుమీ ||

చ|| కరచరణాదులు నాకు కల్పించినయతడే |
గరిమల నావుభయకర్మసంఘములకు దా గర్తా |
సరుగ బ్రాణము లొసగిన చైతన్యమతడే |
పరగగ నాయపరాధంబులు పరిహారించ గర్తా ||

చ|| రమణతో నను బుట్టించి రక్షించేయతడే |
అమరగ నన్ను వహించుక నావ నావళుకంతయు దీర్చగ దా గర్తా |
ప్రమదమున నాయంతరాత్మమై పాదుకొన్నయతడే |
మమతల మీలోకము చొరకుండా మాటలాడుకొన దానే కర్తా ||

చ|| యెప్పుడు బాయక దాసునిగా నేలుకొన్నయతడే |
తప్పక యిహముబరమునిచ్చి వొరులు దడవకుండ జేయగ గర్తా |
చెప్పగ నాపాలిదేవరా శ్రీవేంకటేశు డతడే |
అప్పణిచ్చి మిమ్ము నమ్మితి సేయుచు నటు మము గావగ దానే కర్త ||